# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

# యథేచ్ఛగా కోడి పందేలు

## జిల్లాల్లో మూడు రోజులు జూదాలు

**విశాలాంధ్ర-విజయవాడ క్రైం :** సంక్రాంతి పండుగ ముసుగులో జిల్లాలో మూడు రోజుల పాటు యథేచ్ఛగా కోడి పందేలు, జూదాలు కొనసాగాయి. భోగి రోజు ఉదయమే భారీగా కోడిపందేలు మొదలయ్యాయి. గతంలో సంక్రాంతి రోజు మధ్యాహ్నం తర్వాత కోడి పందేలు ప్రారంభించేవారు. ఈ ఏడాది మాత్రం స్థానిక

పోలీసు అధికారులను మచ్చిక చేసుకుని భోగి రోజు తెల్లవారిన వెంటనే కోడికి కత్తి కట్టి బరిలో వదిలారు. సంప్రదాయం పేరిట బరులన్నీ నెత్తురుతో తడిచిపోయాయి.

ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్నడూ లేని విధంగా ఆరు ప్రాంతాల్లో పెద్దఎత్తున బరులు ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్, చిలుకూరు, మూలపాడు, త్రిలోచనాపురం, చిన్నలంక, ఈలప్రోలు, తుమ్మలపాలెం గ్రామాల్లో, పటమట పెనమలూరు, గన్నవరం, గుడివాడ, కొత్తూరుతాడేపల్లి, అంబాపురం, జగ్గంపూడి, శనివారం ఉదయం నుంచే భారీగా కోడి పందేలు ప్రారంభమయ్యాయి. ప్రతి బరి వద్ద ఎంట్రీ ఫీజును రూ.200 నుంచి రూ.1,500 వరకు వసూలు చేస్తున్నారు. నిర్వాహకులు ప్రత్యేకంగా తమ సిబ్బందిని నియమించుకుని పార్కింగ్, ఎంట్రీఫీజు వంటివి వసూలు చేశారు.

**ఇబ్రహీంపట్నంలో జోరుగా కోడి పందేలు, జూదాలు**

ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జోరుగా కోడి పందేలు, జూదాలు జరిగాయి. పేకాట, గుండాట, నంబర్ ఆటలతో పాటు మద్యం అమ్మకాలు జోరుగా జరిగాయి. ఇబ్రహీపట్నం జూదాలపై అకస్మకంగా దాడులు చేసి అడ్డుకున్నారు. కొద్దిసేప్పటికే యథావిధిగా కోడి పందేలు, జూదాలు కొనసాగింది.

**జి.కొండూరు మండలంలో మైనర్లు**

జి.కొండూరు మండలం కోడూరులో కోడి పందేల శిబిరాల వద్ద మైనర్ బాలురు ప్రత్యక్షమైయ్యారు. జూదాల వద్ద ఉండి ఆటలను తీలకించారు. కోడి పందేల వద్ద భారీగా మద్యం అమ్మకాలు చేశారు. ఒక బాటిళ్ల పై రూ.100 నుండి 200 వరకు అధిక ధరలతో అమ్మకాలు చేశారు. కొన్ని బరుల వద్ద ఒకరి పై ఒకరు దాడులు, వివాదాలు చోటుచేసుకున్నాయి.

## ఉపాధ్యాయుడి సస్పెన్షన్

**విశాలాంధ్ర-పెడన :** మండలంలోని పుల్లపాడు ఎంపీపీ స్కూల్‌లో ఉపాధ్యాయుడు కాట్రగడ్డ హనుమంతరావు సస్పెన్షన్ అయ్యారు. డీఈఓ ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామదర్శినిలో వచ్చిన ఫిర్యాదు మేరకు బంటుమిల్లి ఎంఇఓ విచారణ చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో అవకతవకలపై కొంత కాలంగా ఆయనపై ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో కూడా ఫిర్యాదులు వచ్చినా రాజకీయ నేతల ఒత్తిడులతో ఆయన బయటపడుతున్నారనే ప్రచారం ఉంది. తాజాగా గ్రామదర్శినిలో సదరు ఉపాధ్యాయుడు వ్యవహారంపై ఫిర్యాదు రావడంతో బంటుమిల్లి ఎంఈఓ విచారణ చేశారు. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం డీఈఓ తాహెరా సుల్తానా సదరు ఉపాధ్యాయుడు కాట్రగడ్డ హనుమంతరావును సస్పెండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. పెడన ఎంఈఓ ఎం.రాణి ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపాధ్యాయుడుకి అందజేశారు.

## ముగిసిన జాతీయస్థాయి బండలాగుడు పోటీలు

**విశాలాంధ్ర-గుడివాడ :** సంక్రాంతి సందర్భంగా ఎన్టీఆర్ టు వైయస్సార్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను తిలకించిన జిల్లా ఎస్పి జాషువా దంపతులు. ఆదివారం సీనియర్ విభాగంలో జరుగుతున్న ఎడ్ల పోటీలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)తో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ జాషువా.ఎడ్ల పోటీలలో పాల్గొనే పోటీదారులకు జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కుటుంబంతో కలిసి ఎడ్ల పోటీలను చూడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిరోజు విధి నిర్వహణలో అలసిపోయిన మాకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి ఎడ్ల సంపద మన ఆంధ్ర రాష్ట్రంలో ఉండటం మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యానందం, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జూద క్రీడలు

**విశాలాంధ్ర-చల్లపల్లి :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామాల్లో జూదక్రీడలు సాగాయి. చల్లపల్లి మండలంలో కోడిపందేల బరిలు ఏర్పాటు చేయనప్పటికీ జూదాలు మాత్రం కొనసాగాయి. అనధికార అనుమతులతో గ్రామాల్లో పేకాట శిబిరాలు ఏర్పాటుచేశారు. భోగిపండుగ రోజు సాయంత్రం నుంచీ ప్రారంభమైన జూదాలు సంక్రాంతి, కనుమ రోజుల్లోనూ యథేచ్ఛగా జరిగాయి. కొన్నిచోట్ల అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలోనూ, మరికొన్ని చోట్ల వారి కనుసన్నల్లో జూదాలు కొనసాగాయి

## కాలు దువ్విన పందేపు కోళ్ళు

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** మండలంలో సంక్రాంతి కోళ్లు భారీగా కాలుదువ్వాయి. ఆదివారం పండుగ కావడంతో పల్లెల్లో కోడి పందాలు తో సందడి నెలకొంది. ముళ్ళపూడి ,గడ్డిపాడు అడ్డరోడ్డు, కపిలేశ్వరపురం లలో కోడిపందాలు తో పాటు గుండాట చిత్తులు కాయ్ రాజా కాయ్ నెంబరు ఆటలతో లక్షలు చేతులు మారాయి.ఉమ్మడి కృష్ణా తో పాటు గుంటూరు అనంత పురం గోదావరి జిల్లాల నుండి పందాలు చూసేందుకు కాసేందుకు వేలాదిగా తరలివచ్చారు. దీనిలో భోగి నుండి కనుమ వరకు కారులతో రహదారులు నిండిపోయాయి. యువత మద్యం సేవించి రోడ్డుపైనే పడిపోతున్నారు. గ్రామాలలో చిత్తులాట కోడిపందాలు నాయకులు దగ్గరుండి ఆడించారు. మహిళల సైతం పందాలను చూసేందుకు ఆటలు ఆడేందుకు భారీగా తరలివచ్చారు. పోటీలలో ఇంత తతంగం జరుగుతున్న అటువైపు పోలీస్ లు గాని ఇటువైపు నాయకులు గానీ పట్టించుకునే వారు లేరని విమర్శలు వస్తున్నాయి. అవనిగడ్డలో జరిగిన సంఘటనతో రాత్రి 8 గంటలకి పందాలను ఆపేయాలని నిర్వాహకులు తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రటరీగా న్యాయవాది అరవింద్

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా సహా కార్యదర్శిగా న్యాయవాది నున్న అరవింద్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్, విశ్వహిందూ పరిషత్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాయుడు ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నూతనంగా సహకార్యదర్శిగా అపాయింట్ నున్న అరవింద్ . మాట్లాడుతూ హిందువులందరినీ సంఘటితం చేయడమే తన కర్తవ్యం అని అలాగే దేవాలయాలు వాటి ఆస్తుల పరిరక్షణ కూడా తన బాధ్యత అని తెలియజేశారు, తను నమ్మి తనకి బాధ్యత అప్పజెప్పిన కృష్ణా జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్ కి, విశ్వహిందూ పరిషత్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అరవింద్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాంతారావు . ట్రెజరర్ శ్రీకాంత్, బజరంగ్దళ్ ప్రము లు శ్రీరామ్ శర్మ మహంకాళి , బాలాజీ , కనకారావు , కొండేటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హేతువాద సాహిత్యం మరింత ప్రచారం చేయాలి

**విశాలాంధ్ర-విజయవాడ :** మహిళల పట్ల వివక్షతకు గురి చేస్తున్న మనువాద భావజాలం, మత గ్రంథాల్లో ఉండే అశ్లీలత,మూఢ విశ్వాసాల నుండి నేటి సమాజాన్ని చైతన్య పర్చడానికి హేతువాద, భౌతిక వాద సిద్ధాంతాలు అధ్యయనం, ప్రచారం దోహదపడతాయని త్రిపురనేని, పెరియార్, గోరా, తాపీ ధర్మారావు, సీవీ, శ్రీ శ్రీ వంటి సంస్కర్తలు చేసిన కృషి మరువలేనిదని ప్రజా సాహితి సంస్థ అధ్యక్షులు దివికుమార్ అన్నారు. ప్రముఖ హేతువాది, తెనాలి మునిసిపల్ పూర్వ చైర్మన్, న్యాయవాది, కవి రాజు త్రిపురనేని రామస్వామి 136 వ జయంతి 80వ వర్ధంతి పురస్కరించుకుని అరసం, త్రిపురనేని స్మారక సంస్థ, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో తొలుత ప్రముఖ హేతువాది. పెన్మెత్స సుబ్బరాజు సంకలనం చేసి వెలువరించిన "మానవవాద మార్గం" పుస్తకావిష్కరణ జరిగింది. మోతుకూరి అరుణకుమార్ అధ్యక్షత సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో దివికిమార్ మాట్లాడుతూ త్రిపురనేని వారి నివాసంలో నిత్యం సాహిత్య చర్చలు జరిగేవని, కురుక్షేత్ర సంగ్రామం, శంబుక వధ, సూత పురాణం, వివాహ విధి వంటి సాహిత్యం ద్వారా పురాణ కథల్లో ఉన్న ఆహేతుక, అస్పృశ్యత వంటి అంశాల పై హేతువాద దృష్టిలో ప్రశ్నించారని వివరించారు. తెనాలి పట్టణానికి మునిసిపల్ చైర్మన్‌గా ఉన్న రోజుల్లో జంతు బలులు నిషేధం విధించారని, ఆయన పై ఎంత మంది విమర్శలు వచ్చినప్పటికీ వెనుకడుగు వేయలేదన్నారు. శ్రీశ్రీ సాహిత్య నిధి అధ్యక్షులు సింగంపల్లి అశోక్ కుమార్, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ అటు నిజమైన ఆస్తికున్ని, నిజమైన నాస్తికున్ని అని చెప్పుకునే వాళ్ళలో సరైన సైద్ధాంతిక నిబద్ధత, నైతికత, పరిశీలనాత్మక ధోరణి లోపించాయని, వారి వారి భావజాలం ఎదుటి వారిని ఆలోచింపజేయాలి తప్ప అవమానకరం, హేళన, ప్రశ్నించే వారి పై దాడులు సరైంది కాదని, నేను చెప్పిందే వేదం అనుకుంటే ముందుకు సాగలేరని అన్నారు. నాస్తికుడు అరుణకుమార్, జేవీవీ అధ్యక్షులు జంపా కృష్ణ కిషోర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ కాషాయకరణ జరుగుతుందని , ఫ్యాసిస్టు పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాస్తిక కేంద్రం సంచాలకులు నియంత, త్రిపురనేని స్మారక కమిటీ అధ్యక్షులు పూర్ణెందు మౌళి,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్ పిచ్చయ్య, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మందగళ్ళ సాయికుమార్, యూనివర్స్, కొడాలి రవిబాబు, అరుణాచలం, అయ్యప్ప, కే. కోటేశ్వరరావు, దుబ్బల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత త్రిపురనేని విగ్రహానికి కండువా శాలువా కప్పారు.

## వినియోగదారులకు వారి ఫోటోలతో క్యాలెండర్

**విశాలాంధ్ర-విజయవాడ :** ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్(ఐఓసీ) పైలెట్ సర్వీస్‌స్టేషన్ పెట్రోల్ బంక్ వారు సంక్రాంతి పండుగ సందర్భంగా వినియగదారులకు వారి వారి ఫోటోలతో కూడిన 2023 క్యాలెండర్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. బందరు రోడ్డులోని ఈ పెట్రోల్ బంక్‌లో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటలకు చేపట్టిన ఈ కార్యక్రమంలో 600 మంది వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఫోటో దిగి ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పైలెట్ సర్వీస్ స్టేషన్ అధిపతి ఎంవీవీ సత్యనారాయణ, ఐఓసీ చీఫ్ డివిజనల్ రిటైల్ హెడ్ నరేంద్రమౌర్య, ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె.వరప్రసాద్, సంస్థ మేనేజర్ కె.వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛ చల్లపల్లికి విరాళాలు**

**విశాలాంధ్ర-చల్లపల్లి :** స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రస్టు పలువురు దాతలు విరాళాలు అందచేశారు. చల్లపల్లికి చెందిన వ్యాపారవేత్త అన్నవరపు రామమోహనరావు (హైదరాబాద్) స్వచ్ఛ చల్లపల్లి అభివృద్ధికి రూ.50వేల విరాళం ఆన్లైన్ ద్వారా పంపారు. గతంలోనూ వీరు రెండు లక్షలు విరాళాన్ని అందచేశారు. చల్లపల్లికి చెందిన ప్రముకులు కంఠంనేని జ్యోత్స్నాదేవి.. పాలడుగు రత్నబాబు దంపతులు రూ.12వేలను విరాళంగా అందచేశారు. దాతలకు స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డీఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు కృతజ్ఞతలు తెలిపారు.

## సినీ స్వర మకరందాన్ని గ్రోలిన శ్రోతలు

**విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ :** జెపిఅండ్ రాజ్ స్వరాంజలి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో సంస్థ 33వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన హిందీ తెలుగు చిత్ర గీతాలాపన శ్రోతలపై స్వర మకరందాన్ని వర్షింపచేస్తూ సాగింది. గాయనీ గాయకులుగా మల్లాది స్వాతి, అమలారాణి, సువర్ణలక్ష్మి, ఆదిరాల జయప్రభ, దేవిడ్ రాజు, ఆదిరాల బాల పృథ్వీరాజ్, మారేపల్లి జోషి, అబ్రహం, బాబురావు, హుస్సేన్, రామానుజాచార్యులు, దానియేల్ తదితరులు విన్నానులే ప్రియా, శుభలేఖ రాసుకున్న, ఆకాశ దేశానా, కుశలమా నీకు, నన్ను వదిలి నీవు పోలేవులే, చిటపట చినుకులు, నా గొంతు శృతిలోన, కైకే పాను బనారస్ వాలా, తుజ్ దేఖా వంటి చలనచిత్ర రంగాన ఆణిముత్యాలైన దాదాపు 30 పాటలను శృతిలయలను చక్కగా పోషించుకుంటూ సాహిత్యంలోని భావాన్ని సంగీతంలోని మాధుర్యాన్ని సమపాళ్ళలో అందిస్తూ శ్రోతలకు తన్మయానుభూతిని కలిగించారు. సంస్థ అధ్యక్షులు ఆదిరాల జయప్రభ నేతృత్వంలో జిలానిఖాన్ నిర్వహించగా కెవి ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

**రాయన ఆదిబాబుకు స్నేహబంధు బిరుదు ప్రదానం...**

ఇదే వేదికపై నగర పాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాయన ఆదిబాబుకు ఆహుతుల, అభిమానుల, సహ ఉద్యోగుల హర్షధ్వానాల మధ్య స్నేహబంధు బిరుదు ప్రదానం జరిగింది. అతిథులుగా డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ప్రసూన రామన్, ఒమ్మి రామశంకర్, బివి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్, సువర్ణరాజు, గణేష్, ఎలీషా, విజయకుమార్ తదితరులు విచ్చేసి కళాకారులను అభినందిస్తూ సినీ సంగీత విభావరులు శ్రోతలకు భాషా వికాసాన్ని సంగీత వికాసాన్ని కలిగిస్తాయని అన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందాం

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందాం, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుకుందాం, రిక్రూట్మెంట్ కోసం, 30%ఫ్యామిలీ పెన్షన్ పెంపు కోసం రానున్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో 2-గంటల పాటు సమ్మెను విజయవంతం చేయాలని అల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్(ఎఐఐఈఎ) జాతీయ మహాసభలలో పిలుపు నిచ్చామని యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్' అసోసియేషన్ (ఎఐఐఈఎ) 26వ జాతీయ మహాసభలు ఇటీవల కలకత్తాలో నిర్వహించామన్నారు. పముఖ ఆర్థికవేత్త రతన్ ఖాస్నబీస్ స్వాగతోపన్యాసం చేశారు.కేరళ ప్రభుత్వ ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ సదస్సును ప్రారంభించారు.దీనికి 500 మంది మహిళా ప్రతినిధులతో సహా దేశం నలుమూలల నుండి దాదాపు 2,000 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరయ్యారని తెలిపారు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంస్థలపై పెరుగుతున్న దాడి, ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణ, ధరల పెరుగుదల, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ తదితర అంశాలకు వ్యతిరేకంగా,ఉద్యోగులు, ప్రజలు దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించామన్నారు. ప్రభుత్వ రంగ బీమా పరిశ్రమ మరియు ప్రభుత్వ రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించిన జాతీయ మహాసభ, ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభం సమాజంలోని లౌకిక, ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న దాడులపై కూడా దృష్టి సారించింది. ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలను ఏకీకృతం చేయాలని డిమాండ్ చేసిందన్నారు.సభలో అధ్యక్షులుగా వి.రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ మిశ్రా,కోశాధికారిగా బి.ఎస్.రవిఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ కమిటీ సభ్యుడిగా,ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్ ఎన్నుకున్నారన్నారు.

## నెత్తురోడిన బరులు-కాలు దువ్విన కోళ్లు

**విశాలాంధ్ర-కూచిపూడి :** సంక్రాంతి పండగ మూడు రోజులు గ్రామాలలో కోడిపందాలు జోరుగా సాగాయి. మండలంలో జి.సి.హెచ్.కె రోడ్ యద్దనపూడి పరిధిలో కోడి పందేలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరలివచ్చిన పందెపురాయుళ్ళతో, కోడిపుంజులతో, పలు వాహనాలతో ఆ ప్రాంతం సందడిగా మారి కిటకిటలాడింది. అలాగే మొవ్వ, మూలపాలెం, పెదపూడి, కాజ, కోసూరు, కూచిపూడి తదితర గ్రామాల్లో పండుగ సందర్భంగా పేకాట జోరుగా సాగినట్లుసమాచారం. మండలంలోని పలు మేజరు గ్రామాల్లో భూస్వాములు తమ దొడ్లలో కోడిపందాలు వేడుకలు జోరుగా నిర్వహించినట్లు ప్రచారం హల్చల్ చేసింది.

## సంప్రదాయ పోటీలు

**విశాలాంధ్ర-కూచిపూడి :** చినముత్తేవి శివాలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ అంశాలలో పోటీలు నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన పోతుల బ్రహ్మదేవుడు, బండి కోటేశ్వరరావు స్ఫూర్తిదాయకంతో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు, యువకులకు పరుగు పందెం, స్లోసైకిలింగ్.లలో పోటీలు నిర్వహించారు. అత్యంత ఉత్సాహ వాతావరణంలో జరిగిన ఈ పోటీల్లో విజేతలకు నిర్వాహకులు ప్రతి అంశానికి మొదటి మూడు అంశాలలో బహుమతులు అందజేశారు. సర్పంచ్ కొమ్ము సొదా మణి, ఎంపీటీసీ గారపాటి భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ దేవన బోయిన వరప్రసాద్ , విశ్రాంత ఉపాధ్యాయురాలు కుప్ప అరుణకుమారి,లతోపాటు నిర్వాహకులు కౌలు రైతు సంఘం నాయకుడు శీలం నారాయణరావు, చేబ్రోలు బసవపూర్ణ, పెదముత్తేవి సంసోను, అడ్వకేట్ పోతుల శ్రీనివాసరావు, యువజన సంఘం నాయకులు క్రోవి చెన్నకేశవ, పోతుల నాగేంద్ర, పోతుల జ్యోతిబస్, రావూరి రమేష్ పాల్గొన్నారు.

**పాడిపశువులకు ప్రత్యేక పూజలు**

మూడు రోజులపాటు జరిగే సంక్రాంతి పండగలో భాగంగా ఆఖరిరోజైన కనుము వేడుకలలో భాగంగా సోమవారం పాడి పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటి కొమ్ములకు పసుపు, పారాణి లతో అలంకరించారు. తరతరాలుగా వస్తున్న ఆనవాయితీలో భాగంగా ఈ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించారు. ఈ పూజాదికార్యక్రమాలను, అలంకారాలను నలుపు నలుపు, తెలుపు పాడి పశువులకు, వ్యవసాయం చేసే గిత్తలకు ఎడ్లకు నిర్వహించారు

**ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు**

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు :** మండలంలోని వివిధ గ్రామాలలో భోగితో మొదలైన సంక్రాంతి సంబరాలు సోమవారం కనుమతో ఘనంగా ముగిశాయి. గత నెల 15న మొదలైన గొబ్బెమ్మల వేడుక నేటితో ముగిసింది. సంక్రాంతి సందర్భంగా అన్ని లోగిళ్ళు రంగవల్లులతో అలరించారు. ఈ పెద్ద పండుగకు కొత్త అల్లుళ్ళు, ఆడపడుచులతోనూ బంధుమిత్రులతోనూ పిల్లలతోనూ సందడి చోటు చేసుకుంది. రైతులు తమకు చేతికి వచ్చిన పంటలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అయిదు రోజులపాటు వరుస శెలవులు లభించటంతో కొత్త బట్టలు ధరించి గాలిపటాలతోనూ వివిధ రకాల క్రీడలలోనూ నిమగ్నమయ్యారు.

**రైతుబజారులో సంక్రాంతి వేడుకలు**

**విశాలాంధ్ర-చల్లపల్లి :** చల్లపల్లిలోని రైతుబజారులో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతుబజారు ఎస్టేటు అధికారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రైతుబజారులో స్టాల్స్ నిర్వహిస్తున్న మహిళలు, యువతులు రైతుబజారు ప్రాంగణంలో సుందరంగా రంగవల్లులు.

# తొలి 'వందే భారత్' రైలు ప్రారంభం

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** తెలుగు రాష్ట్రాల ప్రయాణికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ (హైస్పీడ్ రైలు) భారీ కోలాహలం, కోలాహలం మధ్య ఆదివారం విజయవాడ మీదుగా విశాఖపట్నంకు బయలుదేరి వెళ్ళింది. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో రిమోట్ వీడియో లింక్ ద్వారా సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వెళ్ళు రెండు తెలుగు రాష్ట్రాల మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు విజయవాడ స్టేషన్‌లో ఘన స్వాగతం పలికారు. వందేమాతరం-వందే భారత్' అంటూ విద్యార్థులు చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా భారీగా తరలివచ్చిన జనసమూహం ఘనస్వాగతం పలికారు. రైలుకు స్థానిక ఎంపీ కేశినేని నాని, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, డీఆర్ఎం శివేంద్ర మోహన్, స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించి రైల్వే అభివృద్ధి ఆకాంక్షలు, డిమాండ్‌లను ప్రాధాన్యతపై నెరవేర్చినందుకు ప్రధానమంత్రి మోదీకి, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. డీఆర్ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ ఇది చారిత్రాత్మకమైన, మైలు రాయి, విజయవాడ డివిజన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. విజయవాడలో 1500 మంది రైలుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎమ్‌లు డి. శ్రీనివాసరావు(మౌలిక సదుపాయాలు), ఎమ్.శ్రీకాంత్ (ఆపరేషన్స్), ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**వందే భారత్ రైలు అదుర్స్ అంటున్న ప్రయాణికులు**

తెలుగు రాష్ట్రాల ప్రయాణికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ రైలు ప్రయాణం ఆదివారం ప్రారంభమైంది. సికింద్రాబాద్ నుంచి బయల్దేరి.. వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, అనకాపల్లి మీదుగా విశాఖపట్నం చేరుకున్న రైలుకు.. ప్రతి స్టేషన్లోనూ ఘనస్వాగతం లభించింది. విజయవాడ, రాజమహేంద్రవరం సహా ఇతర స్టేషన్లలో రైలు ఎక్కిన విద్యార్థులు విశాఖ వరకూ

ప్రయాణించారు. ఈ రైలులో 16 బోగీలు ఉన్నాయి. అందులో 14 చైర్ కార్ కోచ్‌లు, మరో రెండు ఎగ్జిక్యూటీవ్ చైర్‌కార్ కోచ్‌లు ఉంటాయి. మొత్తంగా రైలులో 1128 మంది ప్రయాణించవచ్చు. ఆదివారం మినహా వారంలో ఆరు రోజులు ఈ రైలు విశాఖ-సికింద్రాబాద్ మధ్య పరుగులు పెడుతుంది. సికింద్రాబాద్-విజయవాడ మధ్య 350కిలోమీటర్ల దూరాన్ని 4గంటల్లో చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి ఎనిమిదిన్నర గంటల్లో చేరుకుంటుంది.

## శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** స్థానిక సత్యనారాయణపురంలోని శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి వైవి కోటేశ్వరరావు వివరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఉత్తర్వులు మేరకు జనవరి 16వ తేదీ స్థానిక ప్రశాంతి మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎన్నికలు చైర్మన్ వైస్‌చైర్మన్ డైరెక్టర్లుగా నియమితులకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా చైర్మన్‌గా కుసుమ లావణ్య దేవి, వైస్ చైర్మన్‌గా ఆర్ అమూల్య కల్పన, బ్యాంక్ డైరెక్టర్లుగా జి అపర్ణ, వి నాగమణి, కే లక్ష్మి కుమారి, ఎం జ్ఞానాంబ, పి రాధిక, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ని కల అధికారి తెలిపారు. శారదాంబ మహిళా సహకార అర్బన్ బ్యాంక్ సీఈవో జి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికైన ఐదుగురు డైరెక్టర్లు, చైర్మన్, వైస్ చైర్మన్, ఐదేళ్లు బ్యాంకు అధికారులుగా కొనసాగుతారని, ఇప్పటివరకు 28.50 కోట్ల డిపాజిట్లు ఉండగా 18.60 కోట్లు అడ్వాన్సర్స్ ఉండగా మొత్తం 4,600 సభ్యులతో ఈ బ్యాంకు కొనసాగుతుందని, ఈ ఐదు సంవత్సరాల కాలం ఈ మొత్తం బాధ్యత వీరు నిర్వహిస్తారని వివరించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు, నియామక పత్రాలను ఎన్నికల అధికారి వై.వి. కోటేశ్వరరావు, చక్రవర్తి, బ్యాంక్ సీ.ఈ.వో జి. ప్రభాకర్‌రావు అందజేశారు. బ్యాంక్ సభ్యులు ఉద్యోగులు ఎన్నికైన వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# యువత క్రీడలపై శ్రద్ధ చూపాలి

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

**విశాలాంధ్ర-విజయవాడ :** యువత క్రీడలపై శ్రద్ధ చూపాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. 45వ డివిజన్ జోజినగర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, బాలబాలికలకు మ్యూజికల్ చైర్స్, రన్నింగ్, లెమన్ & స్పూన్ పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పోటీలను ప్రముఖ వ్యాపారవేత్త, స్థానిక పెద్దలు శ్రీరామనంద్ ఓజా, డివిజన్ పార్టీ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాద్‌రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం 2019 ఎన్నికల సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో క్రీడల కోసం స్టేడియం నిర్మాణం చేస్తామని చెప్పిన జగన్మోహనరెడ్డి "కొండనాల్కి మందు వేస్తే వేస్తా ఉన్న నాల్కి ఊడిన" చందంగా ఉందని ఉన్న క్రీడా స్థలాన్ని ఇతర ప్రయయోజనాలను మార్చటం జరిగిందని విమర్శించారు. యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచదార్ల దురాంబ, దుర్గాసి రవణమ్మ, స్థానిక పార్టీ నాయకులు యరసాని జోసఫ్, కె.పిచ్చయ్య. ఎ.వి.రంగారావు, ఆర్.సత్యనారాయణ సింగ్, జి.రాంబాబు, దేవరాజ్‌లు పాల్గొన్నారు.

### ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

సంక్రాంతి సందర్భంగా సీపీఐ 58వ డివిజన్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం బహుమతులు అందజేశారు. సింగ్‌నగర్ కృష్ణ హొటల్ సెంటర్ హెూచి మన్ భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ప్రోత్సాహిక బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు భాస్కర్‌రావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించటం కోసం ఉద్యమాలు చేయటంతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో ముందు ఉంటుందన్నారు. అలాగే సామాజికసేవాల కార్యక్రమలు చేయటం జరుగుతుందన్నారు. తెలుగు వారికి ముఖ్యమైన సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ, యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించామని చెప్పారు. మహిళలు, యువత ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తి నింపారని తెలిపారు. మహిళలందరూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొనాలని కోరారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎన్ లక్ష్మీనారాయణ, ఎం గురునాథం, సిహెచ్ గురవయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

### 32వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

**విశాలాంధ్ర-వీరులపాడు:** మండల కేంద్రాన్ని వీరులపాడులోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 32వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామ మహిళలు సోమవారం పాల్గొన్నారు.32వ రోజున రిలే నిరాహార దీక్షలో గడ్డం మారతమ్మ,అద్దంకి అనిత,కోపూరు పుల్లమ్మ, మార్కాపూర్ శాంతమ్మ, గడ్డం నేలమ్మ, షేక్ జాన్ బి,పాలపర్తి గజేంద్రమ్మ, షేక్ మస్తాన్ బి,బోడపాటి జన, చింతకాయల నరసమ్మ,మారబత్తులు నిరోషా,యేసేపోగు మహాలక్ష్మి, కొండూరు కమలమ్మ, ముత్తవరపు నాగలక్ష్మి, అద్దంకి చిన్నమ్మాయి,చాట్ల చిలకమ్మా,అరిగల ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

### అంకమ్మ వెండి తాపడంకు రూ.1,116 లక్షల విరాళం

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు :** స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారు చేయు నిమిత్తం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర పట్టణ వాస్తవ్యులు బెల్లంకొండ రామకోటయ్య కవిత దంపతుల కుమార్తె రమ్యశ్రీ ఆలయ కార్యానిర్వహణ అధికారి లీలా కుమార్ సూచనల మేరకు రూ.1,116 లక్షలు ఆలయ చైర్మన్ చెన్నకేశవరావుకు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ జెవిస్ వి ప్రసాద్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### కోడిపందాల్లో ఘర్షణ-బౌన్సర్లతో కొనసాగింపు

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** విస్సన్నపేటలో నిర్వహిస్తున్న కోడిపందాల్లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి, ఉద్రిక్తతకు దారి తీసింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కోడిపందాలు, జూదం, కోతముక్క తదితర క్రీడలు 14వ తేదీ నుంచి కొనసాగుతున్నాయి. ఆదివారం రెడ్డిగూడెంకు చెందిన కొందరు వ్యక్తులు, విస్సన్నపేట వ్యక్తుల మధ్య కోడిపందాల్లో ఘర్షణ చెలరేగగా, నిర్వాహకులు నివారించటంలో విఫలమయ్యారు. దీంతో ఇరువర్గాలు తోపులాట, పిడిగుద్దులతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పందాల సందర్భంగా ఏర్పాటు చేసిన చిరువ్యాపారులు తమ దుకాణాలు మూసివేసి, సామాగ్రితో పరారయ్యారు. పోలీసుల రంగప్రవేశంతో పందాలు నిలిచిపోయాయి. తిరిగి సోమవారం వీటిని ప్రారంభించిన నిర్వాహకులు బౌన్సర్లను ఏర్పాటు చేసి, కొనసాగించారు. పోలీసుశాఖ మాత్రం ఈ ప్రాంతంలో కొనసాగుతున్న కోతముక్క, జూదాలను నిలువరించారు.

### పేద గిరిజనులకు యువత చేయూత

**విశాలాంధ్ర-తిరువూరు:** నాగరికతకు దూరంగా అడవుల్లో జీవిస్తున్న గిరిజన కుటుంబాలకు తిరువూరు పరిపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న యువకులు తమ వంతు చేయూత అందిస్తున్నారు. ఖమ్మం జిల్లా తాళ్లపెంటకు 15 కిలోమీటర్ల దూరంలో కూలి పనులు చేస్తూ జీవిస్తున్న ఒడిస్సా కు చెందిన కోయతెగ కుటుంబాలకు కనీస సదుపాయాలు లేక వైద్య సౌకర్యం అందక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న పరిపూర్ణ ట్రస్టు సభ్యులు గత రెండు రోజులుగా తండాలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పౌష్టికాహారం అందక అనారోగ్యం బారిని పడిన బాలలకు పళ్ళు, పౌష్టికాహారం అందించడంతోపాటు గిరిజన కుటుంబాలకు సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ ట్రస్టు తరపున కోయతెగ కుటుంబాలకు కనీస సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని ట్రస్టు డైరెక్టర్ సిరికొండ నాగేశ్వరరావు అభి తెలిపారు.

### బేబీ మసాజ్ ఆయిల్‌ను విడుదల చేసిన హిమాలయ వెల్‌నెస్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** భారతదేశంలో అగ్రగామి వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ ఇటీవల కొబ్బరి సుగుణాలు కలిగిన హిమాలయ బేబి మసాజ్ ఆయిల్‌ను విడుదల చేసింది. ఈ తైలాన్ని పలు జాగ్రత్తలతో ఎంపిక చేసిన వనమూలికలు, ఇతర ఉత్పత్తులను వినియోగించి తయారు చేయగా, ఇది బిడ్డ చర్మానికి పోషణ అందించేందుకు సహకరిస్తుంది. అంతే కాకుండా ఇది బిడ్డ చర్మంపై తేమను కోల్పోకుండా చూస్తూ, దాన్ని మృదువుగా కోమలంగా ఉండేలా చూస్తుంది. అలోవెరా, వట్టివేరు, అశ్వగంథ మరియు కంట్రీ మాలో ఈ నాలుగు వనమూలికల సంయోజనం రక్త ప్రసరణను ఉత్తమం చేస్తూ, కండరాలకు శక్తిని అందిస్తుంది.

### వృద్ధులకు సేవా కార్యక్రమం

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** సామాజిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వృద్ధుల ప్రేమాలయంలో ఆశ్రయం పొందుతున్న పలువురు వృద్ధులను కలసి, యోగక్షేమాలను విచారించారు. అనంతరం వారికి పండ్లు, ఆహారం అందించి, తమవంతు సేవలందించేందుకు అవసరమైన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రేమాలయం డైరక్టర్ పి.అనంతరాణి, నెహ్రూ యువకేంద్రం సభ్యుడు వినోద్, ఉపాధ్యాయురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.

### నెట్ ఫ్లిక్స్ తో యాక్ట్ ఫైబర్‌నెట్ భాగస్వామ్యం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** భారతదేశం యొక్క అతిపెద్ద ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ ఐఎస్పీలలో ఒకటైన యాక్ట్ ఫైబర్‌నెట్ ప్రపంచలో అగ్రగామిగా ఉన్న వినోద సేవను ప్రసారం చేసే, నెట్ ఫ్లిక్స్ తో కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. యాక్ట్ ఫైబర్‌నెట్ యొక్క వినియోగదారులు ఎంచుకోబడ్డ దీర్ఘకాలిక ప్రణాళికల పైన ఏ అదనపు ఖర్చు లేకుండా నెట్ ఫ్లిక్స్ ప్రాథమిక ప్రణాళికకు ప్రాప్యత పొందుతారు. ప్రయోజనాలు హైలైట్ చేయడానికి టూగుడ్‌టుబిట్రూ ప్రచారాన్ని యాక్ట్, నెట్ ఫ్లిక్స్ విడుదల చేస్తాయి.

### గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణం

**విశాలాంధ్ర-గంపలగూడెం :** వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణమునందు ఐదుగురు దంపతులు పీటల మీద కూర్చున్నారు.

## సీఐడీ ఇన్‌స్పెక్టర్ భార్య ఆత్మహత్య!

ఇంట్లో ఉరి వేసుకుని మృతి

**విశాలాంధ్ర-విజయవాడ క్రైం:** కుటుంబ కలహాలతో సీఐడీ ఇన్‌స్పెక్టర్ భార్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందారు. ఈఘటన సోమవారం విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తూర్పుగోదావరి రాజమండ్రికి చెందిన చంద్రశేఖర్‌కు జగ్గంపేటకు చెందిన జ్యోతి(33)కు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. పటమట తోటవారివీధిలో ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నారు. చంద్రశేఖర్ మంగళగిరి సీఐడీ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబ కలహాలతో జ్యోతి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వెంటనే భర్త ఆమెను తీసుకుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పటమట పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తృటిలో తప్పిన ప్రమాదం

**విశాలాంధ్ర-వీరులపాడు:** చట్టన్నవరం గ్రామ సరిహద్దులు ఆదివారం మధ్యాహ్నం బీడు భూములలో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బందికి అందించిన సమాచారం ప్రకారం చట్టన్నవరం గ్రామ శివారులో మొక్కజొన్న సాగు చేసిన రైతులు యంత్ర సహాయంతో కంకుల నుండి విత్తనాలు తొలిచిన తర్వాత మిగిలిన వ్యర్థాలను అక్కడే వదిలేయడంతో నిప్పంటుకొని అగ్నిప్రమాద సంభవించినట్లు తెలిపారు. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది మంటలు ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిప్రమాదం సంబవించిన ప్రదేశానికి కూత వేటు దూరంలోనే ఆరబోసిన మొక్కజొన్న ఉండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. సకాలంలో సిబ్బంది మంటలు ఆర్పివేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి నష్టం సంభవించలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**విశాలాంధ్ర-తిరువూరు:** మండలం లోని ఎరుకోపాడు సమీపంలో ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపు తప్పి జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గంపలగూడెంకు చెందిన కోట శీను, వేల్పుల వినయ్ తిరువూరు మండలంలోని ఎరుకోపాడుకు తమ బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతూ బైక్ అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో శ్రీను (25) అక్కడికక్కడే మృతిచెందగా, వినయ్‌కు తీవ్ర గాయాలయయ్యాయి. తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తిరువూరు ఎస్ఐ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీను మృతదేహానికి తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

### కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-తిరువూరు:** మండలంలోని కాకర్ల సమీపంలోని నాగార్జునసాగర్ మేజర్ కాలువలో పడి గుర్తుతెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. 40 సంవత్సరాల లోపు వయసు కలిగిన మగ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు తిరువూరు పోలీస్ స్టేషన్ కు 08673252033 లేదా 9440796451 నెంబర్కు తెలియజేయాలని ఎస్ఐ దుర్గాప్రసాద్ కోరారు.

### 'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** 'విశాలాంధ్ర' పత్రిక ముద్రించిన 2023 వార్షిక క్యాలెండర్‌ను విస్సన్నపేట జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై తమదైన గళాన్ని వినిపిస్తున్న విశాలాంధ్ర కృషి మరువలేనిదన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రజాసమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## మందుబాబుల ఆగడాలు అరికట్టాలి

**విశాలాంధ్ర-విజయవాడ :** నగరంలో రోజురోజుకి పెరుగుతున్న మందుబాబుల ఆగడాలను అరికట్టాలని యువజన సమాఖ్య నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం 48వ డివిజన్ సొరంగం సమీపంలో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ మధ్యలోనే మందుబాబులు వీరంగం చేస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు విడతలవారీగా మద్యపాన నిషేధం చేస్తానని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మంచినీళ్ల కన్నా మద్యం ఏరులై పారేలా మందుషాపులకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. యువకుల 30 సంవత్సరాలు దాటకముందే కల్తీ మద్యం తాగి చనిపోతున్నారుని ఆందోళన వ్యక్తం చేశారు. సొరంగం ప్రాంతంలో ఆడవాళ్లు నడవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. 48వ డివిజన్ గడపగడపకు ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు పాదయాత్ర చేసిన సందర్భంలో ఆడవాళ్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని విమర్శించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోకూడా ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో మందుబాబుల ఆగడాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్సై సీఐలు హామీ ఇచ్చారని అయినా ప్రయోజనం లేదన్నారు. సమాజంలో అశాంతికి కారణం అవుతున్న మందుబాబులపై చర్యలు తీసుకోకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో విజయవాడ నగర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు కాళ్ల విజయ్, బి. రాజు, వి. నాగరాజు, ఆర్. రవి, కే.శ్రీను, ఎల్.లక్ష్మిలతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

### రిలయన్స్‌లో డ్రీమ్ డైమండ్ సేల్

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట):** రిలయన్స్ జెవెల్స్ "డ్రీమ్ డైమండ్ సేల్" తో అసమానమైన కాంతిని, మెరుపును ప్రత్యేకమైన డిజైన్లు, ప్రత్యేక కలెక్షన్లు వివిధ ఆసక్తికరమైన ఆఫర్లపై దృష్టి కేంద్రీకరించడము ద్వారా రిలయన్స్ జెవెల్స్ తన వినియోగదారులకు ఉత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించుటకు కట్టుబడి ఉందని సీఈఓ రిలయన్స్ జెవెల్స్ సునీల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రీమ్ డైమండ్ సేల్ తో ఈ బ్రాండ్ తన పాట్రన్స్ కు అద్భుతమైన హస్తకళతో విస్తృత శ్రేణి వజ్రాల ఆభరణాల డిజైన్ల అనుభవాన్ని పొందే అనుభవాన్ని అందిస్తోందన్నారు. మా డ్రీమ్ డైమండ్ సేల్ సమయములో పాట్రన్స్ వజ్రాల విలువపై 25 శాతం వరకు అద్భుతమైన డిస్కౌంట్ తో వజ్రాల ఆభరణాలను కొనుగోలు చేసి వాటిపై తిరుగులేని ఆదాను ఆనందించవచ్చన్నారు. ఈ ఆఫర్ ఫిబ్రవరి 14, 2023 వరకు మాత్రమే ఉంటుందన్నారు. వివిధ రకాల కట్స్, సైజ్ లు స్టైల్స్ తో, మీ అభిరుచికి బడ్జెట్ కు సరిపోయే ఖచ్చితమైన ఆభరణాన్ని మీరు పొందగలుగుతారన్నారు. భారతదేశ వ్యాప్తంగా రిలయన్స్ జెవెల్స్ షోరూమ్స్ లో మినాకారి, రంగు రాళ్ళు మరియు ముత్యాల వంటి అందమైన అలంకారాలతో మెరిసే వజ్రాల అందాలతో ఉన్న అందమైన డిజైన్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

### నెట్ ఫ్లిక్స్ తో యాక్ట్ ఫైబర్‌నెట్ భాగస్వామ్యం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** భారతదేశం యొక్క అతిపెద్ద ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ ఐఎస్పీలలో ఒకటైన యాక్ట్ ఫైబర్‌నెట్ ప్రపంచలో అగ్రగామిగా ఉన్న వినోద సేవను ప్రసారం చేసే, నెట్ ఫ్లిక్స్ తో కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. యాక్ట్ ఫైబర్‌నెట్ యొక్క వినియోగదారులు ఎంచుకోబడ్డ దీర్ఘకాలిక ప్రణాళికల పైన ఏ అదనపు ఖర్చు లేకుండా నెట్ ఫ్లిక్స్ ప్రాథమిక ప్రణాళికకు ప్రాప్యత పొందుతారు. ప్రయోజనాలు హైలైట్ చేయడానికి టూగుడ్‌టుబిట్రూ ప్రచారాన్ని యాక్ట్, నెట్ ఫ్లిక్స్ విడుదల చేస్తాయి.

### ఐసీఓటీవై 2023లో కియాకు ప్రశంశలు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** దేశంలోనే అతి వేగంగా పెరుగు తున్న కారు తయారీదారులలో ఒకటి కియా ఇండియా, ఐసీఓటీవై 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ 2023గా కియా కారెన్స్ కు గౌరవం దక్కింది. కియా ఈవీ6 గ్రీన్ కార్ అవార్డ్ 2023ని ఐసీఓటీవై ద్వారా గెలుచుకుంది. దీనితో, ఒకే సంవత్సరంలో రెండు ఐసీఓటీవై అవార్డ్స్ గెలుపొందిన మొదటి బ్రాండ్ గా కియా గుర్తింపు పొందింది.

### ఐసీఓటీవై 2023లో కియాకు గొప్ప ప్రశంశలు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** దేశంలోనే అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదారులలో ఒకటి కియా ఇండియా, ఐసీఓటీవై 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ 2023గా కియా కారెన్స్ కు గౌరవం దక్కింది. కియా ఈవీ6 గ్రీన్ కార్ అవార్డ్ 2023ని ఐసీఓటీవై ద్వారా గెలుచుకుంది. దీనితో, ఒకే సంవత్సరంలో రెండు ఐసీఓటీవై అవార్డ్స్ గెలుపొందిన మొదటి బ్రాండ్ గా కియా గుర్తింపు పొందింది.

### 48వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** విజయవాడ 48వ డివిజన్లో చిచ్చా బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు వేడుకలు జరిగాయి. మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 48వ డివిజన్లో చిచ్చా బ్రదర్స్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన వారు 5 మందికి బహుమతులు, రెండో బహుమతి సాధించిన 15, మూడో బహుమతి సాధించిన 30 మంది స్థానిక డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లా జగ్గు, అయితా కిషోర్, కోళ్ల రజిని, అత్తలూరు పెద్దబాబు, లక్ష్మి, వరలక్ష్మీ, దుర్గారావు, బాయన అమర్నాథ్, నాగు, ఆర్. శ్రీను, జాని ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన ఉత్తర సర్కారు బాప్టిస్టు సంఘాల 68వ మహాసభలు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ:** ఉత్తర సర్కారు బాప్టిస్టు సంఘాల 68వ మహాసభలు సోమవారంతో ముగిసాయి. స్థానిక వాడవపేట చర్చి ఆవరణలో ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన మహాసభలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సభలకు ఏడు జిల్లాల చర్చిల రాయబారులు, సంఘకాపరులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జనరల్ సెక్రటరీ యం. ప్రేమలత, బాగా పాస్టర్లు యస్. డేవిడ్ రాజు, రెవ. ఆర్.వై.దాస్ గారు తదితరులు మాట్లాడుతూ సంస్థలో ఉన్న లోటుపాట్లను సరిచేసి అభివృద్ధికోసం తమ సహాయ సహకారాలను అన్నివేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.వి. రంగారావుగారు, యూత్ ప్రధాన కార్యదర్శి యం.వినోద్ కుమార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం...**

ప్రెసిడెంట్: ఎమ్.జె.స్టీవెన్సన్, సెక్రటరీ కన్వీనర్ యం. అశోక్ కుమార్ చైర్మన్: యం.ప్రవీణ్, ట్రస్ట్ సెక్రటరీ: యం.ప్రభాత్ కుమార్, అటార్నీ: వి. ఫత్తేదార్, ట్రెజరర్: వి. రాజు, ఉపాధ్యక్షుడు: బి. రాజశేఖర్, యూత్ జనరల్ సెక్రటరీ యం.వినోద్ కుమార్ ఎన్నికయ్యారు.

## జగ్గయ్యపేటలో సంక్రాంతి సంబరాలు

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట :** పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీరాం చిన్నబాబు, నూకల కుమార్ రాజా, చౌడవరపు జగదీష్, శ్రీరాం జయరాం, గెల్లా పూర్ణచంద్రరావు,రాయపూడి శ్రీనివాసరావు, మానేపల్లి నాగబ్రహ్మం, నూకల రంగ, గెల్లా వైకుంతేశ్వర రావు, పెనుగొండ రాజీవ్, కాకరపర్తి సోమేశ్వరరావు మరియు లివార్డు కౌన్సిలర్లులి గెల్లా సంధ్యారాణి, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**విప్ స్వగృహంలో..**

పట్టణంలోని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, వారి సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా భావితరాలకు తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను నేర్పే విధంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు, చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు చిన్నారులకు భోగి పళ్ళు భోగిమంటలు రంగవల్లుల కార్యక్రమం గంగారెద్దుల విన్యాసం హరిదాసుల సంకీర్తనలు,జడ కోలాటాల బృందనాట్యాలు, సాంప్రదాయ నృత్యం సంగీత కార్యక్రమాలు నిర్వహించడం సంతోషిదాయకమని తెలిపారు.ఈ కార్యక్ర మాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైసిపి కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఆర్టీసీకి రూ.1.20 కోట్ల ఆదాయం

తిరుగు ప్రయాణానికి 400 బస్సులు.. ప్రయాణికులకు రాయితీలు

**విశాలాంధ్ర-విజయవాడ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏపీఎస్ ఆర్టీసీ ఎన్టీఆర్ జిల్లా వారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జనవరి 6 నుంచి 14వ తేది వరకు నడిపిన 591 ప్రత్యేక బస్సుల ద్వారా ఒక కోటి ఇరవై రెండు లక్షల రూపాయల ఆదాయం గడించినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.యేసుదానం సోమవారం తెలిపారు. హైదరాబాద్, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, అమలాపురం, రాయలసీమ, చెన్నై, బెంగళూరు ఇతర ప్రాంతాలకు 3,07,747 కిలోమీటర్లు అదనంగా నడిపి కిలోమీటర్లు రూ.39.72 చొప్పున సంపాదించటం జరిగిందని, 62శాతం ఆక్యుపెన్సీ సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 16, 17, 18 తేదిలో తిరుగు ప్రయాణం కోసం 400 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్టీసీ ప్రయాణికులకు కొన్ని ప్రత్యేక రాయితీలు ప్రకటించారు. కుటుంబంలో 5 టికెట్లు ఒకేసారి బుక్ చేసుకుంటే 5శాతం రాయితీ. ఒకేసారి రానుపోను ప్రయాణం బుక్ చేసుకుని 10శాతం. సీనియర్ సిటిజన్స్‌కు 2.5శాతం రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. తిరుగు ప్రయాణంలో కూడా ఆర్టీసీని ఆదరించాలని కోరారు.